# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

50 ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

**India's National Spiritual Newspaper**

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXX | YEAR OF OUR LORD JESUS CHRIST, 2025 JANUARY | NO. 02


## THE HOLY BIBLE

Please memorize this portion

కీర్తనలు 101:1-8

1. నేను కృపను గూర్చియు న్యాయమును గూర్చియు పాడెదను యెహోవా, నిన్ను కీర్తించెదను.

2. నిర్దోష మార్గమున వివేకముతో ప్రవర్తించెదను, నీవు ఎప్పుడు నా యొద్దకు వచ్చెదవు? నా యింట యథార్థహృదయముతో నడుచుకొందును.

3. నా కన్నులయెదుట నేను ఏ దుష్కార్యమును ఉంచుకొనను భక్తిమార్గము తొలగినవారి క్రియలు నాకు అసహ్యములు అవి నాకు అంటనియ్యను

4. మూర్ఖచిత్తుడు నా యొద్దనుండి తొలగిపోవలెను దౌష్ట్యమును నేననుసరింపను.

5. తమ పొరుగువారిని చాటున దూషించువారిని నేను సంహరించెదను అహంకార దృష్టిగలవారిని గర్వించిన హృదయముగలవారిని నేను సహింపను

6. నా యొద్ద నివసించునట్లు దేశములో నమ్మకస్థు-లైన వారిని నేను కనిపెట్టుచున్నాను నిర్దోష-మార్గమందు నడచువారు నాకు పరిచార-కులగుదురు.

7. మోసము చేయువాడు నా యింట నివసింపరాదు అబద్ధములాడువాడు నా కన్నులయెదుట నిలువడు.

8. యెహోవా వట్టణములోనుండి పావము చేయువారినందరిని నిర్మూలము చేయుటకై దేశమందలి భక్తిహీనులందరిని ప్రతి ఉదయ-మున నేను సంహరించెదను.

## మీకు చేసిన తన వాగ్దానములను ప్రభువైన యేసుక్రీస్తు జ్ఞాపకము చేసుకొనును!

**THE LORD JESUS CHRIST WILL REMEMBER HIS PROMISES TO YOU!**


గౌరవనీయురాలైన ముఖ్య సంపాదకురాలు, రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి




ప్రతిధ్వనించు పిలుపు కుటుంబమంతటికి నూతన సంవత్సరపు శుభాకాంక్షలు!

దేవుడు మిమ్ములను, మీ కుటుంబమును, మరియు మీరు ఆయన కొరకు చేయు పనిని జ్ఞాపకము చేసుకొనునదిగా ఈ సంవత్సరము ఉండాలని నేను ప్రార్థించుచున్నాను.

మన దేవుడు వాగ్దానమును నెరవేర్చువాడని బైబిల్ మనకు నిశ్చయముగా తెలియజేయుచున్నది. నేను నీతో చెప్పినది నెరవేర్చువరకు నిన్ను విడువనని ఆయన ప్రకటించాడు (ఆదికాండము 28:15). దేవుడు వాగ్దానము చేసినప్పుడు, ఆయన దానిని నెరవేర్చుటకు నమ్మదగినవాడు-తన కాలమందు. ఆయన సమయము ఒక రోజునందో, ఒక వారమునందో, ఒక నెలనందో, ఒక సంవత్సరమందో లేక తరాలు మారిన తరువాతనో ఖచ్చితముగా వస్తుంది. ఏది ఏమైనా, ఆయన వాగ్దానము ఎల్లప్పుడు నెరవేరుతుంది.

2025వ సంవత్సరము మీ కైరోస్ సంవత్సరముగా ఉండాలని - (మీ జీవితములలో తన వాగ్దానములను నెరవేర్చుట కొరకై దేవుడు నిర్ణయించిన సమయము) నేను ప్రార్థించుచున్నాను.


తరువాయి భాగము 3వ పేజిలో





ప్రతిధ్వనించు పిలుపు

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు


ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

* Please Subscribe and Share *

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*



REACHING NATIONS



.... నీ కొట్లలో ధాన్యము సమృద్ధిగా నుండును నీ గానుగలలోనుండి క్రొత్త ద్రాక్షారసము పైకి పొరలి పారును. (సామెతలు 3:10).

ప్రభువునందు ప్రియమైన దేవుని పిల్లలారా!

మీకు మా ప్రేమపూర్వక శుభాకాంక్షలు. మీ జీవితముల క్షేమము మరియు అనుదిన కాపుదల కొరకు మేము నిరంతరము ప్రార్థించుచున్నాము. గడచిన కాలమంతయు మాకు చేసిన సంతోషకరమైన సహకారము మరియు ఆసక్తితో కూడిన ప్రార్థనలను బట్టి మీకు వందనములు. మీరందరు క్షేమముగా ఉన్నారని మేము విశ్వసించుచున్నాము.

గత సంవత్సరములో మా పరిచర్య మార్గమంతయు దేవుని యొక్క మంచితనముతో పూర్తిగా నిండియున్నది. ఏది ఏమైనా యోర్దాను నది వంటి శ్రమలను మరియు ఎఱ్ఱసముద్రమువంటి బాధలను జయించుటకు ప్రభువు మాకు సహాయము చేశాడు, లేకపోయినట్లయితే మానవశక్తిచేత వాటిని జయించలేకపోయేవారము.

మీ జీవితములో కూడ అదే విధముగా ఉండియుండవచ్చును! భయపడవద్దు. దేవుడు మీ కొరకు పోరాడుచున్నాడు, ఆయన మీ ప్రక్కన నిలిచి మరియు నిరంతరము నిలుచుటకు సిద్ధముగా ఉన్నాడు. యెహోవా సెలవిచ్చునదేమనగా గాలియే గాని వర్షమే గాని రాకపోయినను, మీరును మీ మందలును మీ పశువులును త్రాగుటకు ఈ లోయ నీళ్లతో నిండును (2 రాజులు 3:17).

ప్రభువగు యెహోవా ఈలాగున సెలవిచ్చుచున్నాడు: సీయోనులో పునాదిగా రాతిని వేసినవాడను నేనే అది పరిశోధింపబడిన రాయి అమూల్యమైన తలరాయి బహు స్థిరమైన పునాదియైన మూలరాయియైయున్నది విశ్వసించువాడు కలవరపడడు. యెషయా 28:16. చింతించవద్దు, దేవుడు మీకొరకు కూడ ఒక ఆశ్చర్యకార్యమును చేయును. పర్వతములు తొలగిపోవచ్చును మరియు మెట్టలు తత్తరిల్లవచ్చును మరియు సముద్రము మధ్యలోనికి త్రోసివేయబడవచ్చును ఐనప్పటికి ఆయన కృప మీ నుండి తొలగిపోదు. పర్వతములు తొలగిపోయినను మెట్టలు తత్తరిల్లినను నా కృప నిన్ను విడిచిపోదు సమాధానవిషయమైన నా నిబంధన తొలగిపోదు అని నీయందు జాలిపడు యెహోవా సెలవిచ్చుచున్నాడు. యెషయా 54:10. పడిపోకుండ కాపాడుటకు సామర్థ్యము కలిగిన దేవుడు మీతో కూడ ఉన్నాడు, ధైర్యముగా ఉండుము, మీకు కలుగవలసిన ప్రతి మేలు తగిన సమయములో ఈ సంవత్సరము ముగింపులోపు మీకు నిశ్చయముగా కలుగును.

మా పరిచర్య మార్గము కష్టముతో కూడినది, శత్రువుకు వ్యతిరేకముగా మేము నిరంతరము పోరాడుటవలన మా బలము తగ్గిపోవుచున్నది. అయితే దేవుడు మమ్ములను లేవనెత్తుచున్నాడు. నీతిమంతుడు ఏడుమారులు పడినను తిరిగి లేచును ఆపత్కాలమునందు భక్తిహీనులు కూలుదురు. సామెతలు 24 : 16. కాబట్టి మేము అధైర్యపడటము లేదు. దేవుని బలము మమ్ములను ఎత్తిపట్టుకొనుచున్నది.

మీ ఆసక్తితో కూడిన ప్రార్థనలను మరియు ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలకు మీ సంతోషకరమైన కానుకలను మేము కోరుకొనుచున్నాము. ఇట్లు మా పరిచర్యలో శ్రద్ధగలవారై యుండుము. ఇతర దేవుని సేవకులకు కూడ సహకరించుటకు మరచిపోవద్దు. ప్రభువు మిమ్ములను సమృద్ధిగా ఆశీర్వదించునుగాక... ఆమేన్!

అందరికి నూతన సంవత్సరపు శుభాకాంక్షలు!

క్రీస్తుయేసునందు మీ సేవకులు

*Pr. Alex Samson Sam*
*Pr. S. Sam Selva Raj*

(+91) 98410 71858 / (+91) 98412 71858 E.mail : sam@echoofhiscall.org

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
HON. MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.
EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858
95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
YOUTUBE CHANNEL
Echo of His Call

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) YouTube Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

## దయచేసి గమనించండి: ప్రతిధ్వనించుపిలుపు చదువరులు

మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ 5 నిమిషముల వర్తమానములను తెల్లవారుజామున 2 గంటలనుండి తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ బాషలలో ప్రతిదినము ప్రసారము చేయుచున్నాము. వర్తమానములను చూడటము ద్వార మీరు దేవుని కృపను పొందుకొనగలరు.

అంతేకాకుండ, నా మొబైల్ నంబర్స్‌ను మీమొబైల్ ఫోన్స్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

1వ పేజి తరువాయి భాగము...

## అసాధ్యమైన సమయాలు అసాధ్యమైన ప్రార్థనలను కోరుకొనుచున్నాయి!

దేవుడు మీకు ఒక వాగ్దానమును ఇచ్చినప్పుడు, ప్రార్థనలో స్థిరముగా నిలిచియుండుము, అది ఫలించువరకు విశ్వాసముతో దానిని అడుగుము. తరచుగా, అసాధ్యమైన పరిస్థితులు ఆసక్తితో కూడిన మరియు పట్టుదలతో కూడిన ప్రార్థనలను కోరుకొనుచున్నాయి. బైబిలంతట, అనేకమంది వ్యక్తుల జీవితములనుండి ఉదాహరణలను మనము కనుగొంటాము, వారి అత్యంత నిరాశ పరిస్థితులలో, నిరాశతో దేవునివైపునకు తిరిగారు-మరియు ఆయన వారిని జ్ఞాపకము చేసుకొని స్పందించాడు.

దేవుడు జ్ఞాపకము చేసుకొన్నాడని నేను చెప్పినప్పుడు, దాని అర్థము ఆయన మరచిపోతాడు అని కాదు. బదులుగా, అది తెలియజేయునదేమనగా మనము విశ్వాసము మరియు పట్టుదలతో ప్రార్థించినప్పుడు, పరలోకము మన మెట్టులకు స్పందించును. ఆమేన్!

హన్నా కథను గురించి ఆలోచించుడి, పిల్లలు లేని కారణముచేత ఎంతగానో దు:ఖపడినది. ఆమె బాధలో, తెలియజేసినదేమనగా,....నేను మనోదు:ఖముగలదాననైయున్నాను 1 సమూయేలు 1:15. ప్రార్థనలో



I am a woman who is deeply troubled - Hannah's Prayer

తన బాధను కుమ్మరించినప్పుడు, ఆమె ముఖము మారిపోయినది. బైబిల్ సెలవిచ్చునదేమనగా,.... నాటనుండి దు:ఖముఖిగా నుండుట మానెను. 1 సమూయేలు 1:18, ఏలయనగా దేవుడు ఆమె ప్రార్థన వింటాడని ఆమె విశ్వసించినది. తన స్వభావమునకు తగినట్టుగా,... ప్రభువు ఆమెను జ్ఞాపకమును చేసుకొన్నాడు, మరియు ఆమె కుమారుడితో ఆశీర్వదించబడినది.

మరొక శక్తివంతమైన ఉదాహరణ ఎవరనగా హిజ్కియా. తన మరణముకొరకు సిద్ధపడమని దేవుడు సూచించినప్పుడు, హిజ్కియా కన్నీళ్లు విడిచి ప్రార్థించాడు.

యెహోవా, యథార్థ హృదయుడనై, సత్యముతో నీ సన్నిధిని నేనెట్లు నడుచుకొంటినో, నీ దృష్టికి అనుకూలముగా సమస్తమును నేనెట్లు జరిగించితినో కృపతో జ్ఞాపకము చేసికొనుమని హిజ్కియా కన్నీళ్లు విడుచుచు యెహోవాను ప్రార్థించెను. 2వ రాజులు 20:3. అతని కన్నీటి ప్రార్థన దేవుని కదలించినది మరియు అతని ఆయుష్షు పొడగించబడినది.

ఏ విధముగా అసాధ్యమైన ప్రార్థనలు దేవుని హృదయమును తాకాయో మరియు ఆయన జోక్యము చేసుకొనునట్లు చేశాయో అనువాటి విషయములో బైబిలు సాక్ష్యములతో నిండియున్నది.

ప్రజలు ప్రార్థించిన ప్రతిసారి దేవుడు జ్ఞాపకము చేసుకున్నాడు. ప్రభువా, మీ ప్రేమా మరియు దయ అను లక్షణములతో నన్ను జ్ఞాపకము చేసుకొనుము అని గత సంవత్సరములలో మీలో ఎంత మంది ప్రార్థన చేశారో నాకు తెలియదు. ప్రభువా, నన్ను కనికరించుము. దయచేసి, నన్ను చూడుము. నా పరిస్థితిని జాగ్రత్తగా చూడుము.

నేను మీ కొరకు శుభవార్తను కలిగియున్నాను! సార్వభౌమాధికారియైన దేవుడు ఈ విధముగా ప్రకటించుచున్నాడు.

... ఇకను ఆలస్యములేక నేను చెప్పినమాటలన్నియు జరుగును, నేను చెప్పినమాట తప్పకుండ జరుగును, ఇదే యెహోవా వాక్కు. (యెహెజ్కేలు 12:28)

ఈ 2025వ సంవత్సరములో, దేవుడు మిమ్ములను జ్ఞాపకము చేసికొని మరియు మీ జీవితముపట్ల, మీ కుటుంబము పట్ల మరియు మీ పరిచర్య పట్ల ఆయన కలిగియున్న ప్రణాళికలను నెరవేర్చును.

దేవుడు మనలను జ్ఞాపకము చేసుకోవాలని మనము ఎంతగా కోరుకుంటామో, ఈ సంవత్సర ప్రారంభములో కొన్ని విషయములను మనము జ్ఞాపకము చేసుకోవాలని ఆయన కూడ మనలను పిలుచుచున్నాడు. మనము పట్టుకొనవలసిన మరియు అనుసరించవలసిన కొన్ని ప్రాముఖ్యమైన మూలసూత్రములను ఆయన మనకు జ్ఞాపకము చేయుచున్నాడు.

### 1. ప్రభువుయొక్క ఆశ్చర్యకార్యములు మరియు క్రియలను జ్ఞాపకము చేసుకొనుము!

యెహోవా చేసిన కార్యములను, పూర్వము జరిగిన నీ ఆశ్చర్యకార్యములను నేను మనస్సునకు తెచ్చుకొందును నీ కార్యమంతయు నేను ధ్యానించుకొందును నీ క్రియలను ధ్యానించుకొందును. కీర్తనలు 77:11-12.

దేవుడు మన జీవితములో అనుగ్రహించిన ఆశీర్వాదములను మరియు ఆశ్చర్యకార్యములను జ్ఞాపకమునకు తెచ్చుకొనుమని బైబిల్ సెలవిచ్చుచున్నది. దీనికి సంబంధించిన చాలా స్పష్టమైన ఉదాహరణ యెహోషువా 4వ అధ్యాయములో కనుగొనగలము, అక్కడ యెహోషువా నాయకత్వము క్రింద ఇశ్రాయేలీయులు యోర్దాను నదిని దాటారు.



Israelites, under Joshua's leadership, crossed the River Jordan.

దాటుచున్నప్పుడు, ఆయన బలమైన కార్యములను జ్ఞాపకముంచుకొనుటకు ఒక ప్రాముఖ్యమైన కార్యమును చేయుటకు దేవుడు వారికి ఆజ్ఞాపించాడు. ప్రతి గోత్రము నదినుండి ఒక రాయిని తీసుకొనుమని ఆయన ఆదేశించాడు. ఈ రాళ్లు దేవుని యొక్క నమ్మకత్వమునకు ఒక జ్ఞాపకార్థముగా ఉంటాయి.

ప్రభువు సెలవిచ్చినదేమనగా

ఇకమీదట మీ కుమారులు ఈ రాళ్ళెందు కని అడుగునప్పుడు మీరు యెహోవా మందసము నెదుట యొర్దాను నీళ్లు ఏకరాశిగా ఆపబడెను. అది యొర్దానును దాటుచుండగా యొర్దాను నీళ్లు ఆపబడెను గనుక యీ రాళ్లు చిరకాలము వరకు ఇశ్రాయేలీయులకు జ్ఞాపకార్థముగా నుండునని వారితో చెప్పవలెను. అది మీకు ఆనవాలై యుండును. (యెహోషువా 4:6,7).

2024వ సంవత్సరమునుండి లేక అంతకు ముందు సంవత్సరములలో మీరు జ్ఞాపకార్థముగా ఏమి కలిగియున్నారు? ఇశ్రాయేలీయులు యొర్దాను నదిని దాటు సవాలును ఎదుర్కొనకపోయినట్లయితే, వారు తరువాయి తరములకు జ్ఞాపకార్థపు రాళ్లను కలిగియుండేవారు కాదు.

అదే విధముగా, దేవుడు కొన్నిసార్లు అత్యంత వేగముగా ప్రవహించు, గర్జించు యొర్దాను నదివలె అధికమైన సవాళ్లను ఎదుర్కొనుటకు మనలను అనుమతిస్తాడు. ఈ సవాళ్లు కేవలము మన విశ్వాసమును నిర్మించుటకు మాత్రమే ఉద్దేశించబడలేదు అయితే దేవుడు ఏమి చేయగలడో అను దానికి సాక్ష్యములుగా ఉన్నాయి-మన కొరకు మరియు రాబోవు తరములకు.

## 2. మీ సృష్టికర్తను జ్ఞాపకము చేసుకొనుము! - ప్రసంగి 12:1

తరచుగా, ప్రత్యేకముగా ఈ వచనము యౌవనులను ఉద్దేశించి మాట్లాడుచున్నట్లుగా మనము చూస్తు ఉంటాము. నిజముగా, అది సెలవిచ్చునదేమనగా, నీ బాల్య దినములయందే నీ సృష్టికర్తను జ్ఞాపకము చేసుకొనుము... ప్రసంగి 12:1. ఏది ఏమైనా, అది యౌవన దశను దాటి కూడ వెళుతుంది, మన జీవితమంతయు మన సృష్టికర్తను జ్ఞాపకము చేసుకొనాలని అది మనలను పిలుచుచున్నది.

చాలా తరచుగా, మనము సృష్టికర్త కంటే ఎక్కువగా సృష్టికి ప్రాధాన్యతను ఇస్తాము. బైబిల్ ఈ విధముగా హెచ్చరిస్తుంది.

ఇట్టివారు దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి. యుగముల వరకు ఆయన స్తోత్రార్హుడై-యున్నాడు, ఆమేన్. (రోమా 1:25).

దానిని గ్రహించకుండ, సృష్టికర్తకు ఇవ్వవలసిన ప్రాధాన్యతను ఇవ్వకుండ ఆయన చేసిన సృష్టికి ప్రాధాన్యతను ఇస్తు ఉంటాము. లేఖనము మనకు జ్ఞాపకము చేయునదేమనగా.

మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి, అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును.... - మత్తయి 6:33.

మనము ఆధారమును మరచిపోతాము! దేవుడే మన విశ్వాసమునకు కర్తయు మరియు దానిని కొనసాగించువాడైయున్నాడు. ఆయన సమస్తమును కలుగజేశాడు మరియు మన జీవితములను పూర్తిగా స్వాధీనములో ఉంచుకొనుటకు ఆయన నిలుచును. మన జీవితములో ప్రతి సంఘటన దైవ ప్రణాళికతో వస్తుంది. సృష్టికర్తయందు విశ్వాసముంచుము, మేలు కలుగుటకై సమస్తమును ఆయన సమకూడి జరిగించును.

ఉదాహరణగా యోసేపు జీవితమును తీసు-కొనుము. అతడు యాకోబు యొక్క ప్రియమైన కుమారుడు, అతని ముసలి వయస్సులో అతనికి జన్మించాడు మరియు ఎంతగానో ప్రేమించబడ్డాడు-



**Jacob with his beloved son**

అతని సహోదరులు అతని పట్ల అసూయ పడేంతంగా అతడు ప్రేమించబడ్డాడు. యోసేపు కలలు కనువాడు, వాగ్దానములను మరియు ప్రవచనములను అనగా యాకోబు కుటుంబమంత ఒకరోజు అతని యెదుట మోకరిస్తారు అని దేవుని యొద్దనుండి పొందుకొనువాడు. ఏది ఏమైనా, ఈ కల యోసేపు ఎక్కడ ఉన్నాడో అక్కడ అది నెరవేరదు. ప్రయాణము అవసరమైయున్నది.

కాపాడే ఒక తండ్రిగా యాకోబు ఐగుప్తునకు వెళ్లుటకు యోసేపును ఎప్పటికి అనుమతించి



**Joseph had to walk a difficult path!**

ఉండేవాడు కాదు, అయితే అక్కడే దేవుని ప్రణాళిక వేచియున్నది. కాబట్టి, యోసేపు ఒక కష్టమైన మార్గములో నడువవలసియుండెను. గుంట, చెరసాల, మరియు చివరకు, రాజభవనము. ఇబ్బందులు, అబద్ధపు నేరాలను మోపు దాడి మరియు చెరసాలల మధ్యలో, దేవుడు ప్రతి పరిస్థితిని తన అదుపులో ఉంచుకొని యున్నాడు.

ప్రియమైన స్నేహితులారా,

జీవితము ఒకవేళ నీకు ఇబ్బందిగా ఉండవచ్చును. మీరు బాధకరమైన అనుభవములను, అన్యాయపు ప్రవర్తనకు గురికావడము, అవమానించ-బడటము, లేక అప్పగించబడుట - అత్యధికముగా యోసేపువలె. అయితే జ్ఞాపకముంచుకొనుము, మీ సృష్టికర్త సమస్తమును తన స్వాధీనములో ఉంచుకొనియున్నాడు.

యోసేపు విడుదలను ఆశించి తనను జ్ఞాపకము చేసుకొనుమని గిన్నె అందించువాడిని ఒకసారి అడిగాడు. అయినప్పటికి దేవుడే అతనికి ఉన్నత స్థితిని కలుగజేశాడు అంతేకాని మానవుడు కాదు. దేవుడు మూసిన తలుపులను తెరుచు అధికారము ఏ మనుష్యుడికి లేదు లేక దేవుడు తెరచిన తలుపులను మూసివేయు అధికారము ఏ మనుష్యుడికి లేదు. దేవుని సంపూర్ణ సమయము కొరకు వేచియుండుము, దేనికాలమునందు అది చక్కగా నుండునట్లు సమస్తమును ఆయన నియమించియున్నాడు ( ప్రసంగి 3:11).

ప్రతి పరిస్థితిలో, మీ సృష్టికర్తను జ్ఞాపకము చేసుకొనుము. ఆయనే నీ తలను ఎత్తువాడు మరియు ఆయనే తన ప్రణాళికలను నెరవేర్చువాడు. ఆయన-యందు పూర్తిగా విశ్వాసముంచుము.

మన భవిష్యత్తును ఆయన రూపుదిద్దును:

నేను మిమ్మునుగూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు, ఇదే యెహోవా వాక్కు. - యిర్మీయా 29:11.

తరువాయి భాగము 6వ పేజిలో

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES SINCE 1989

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను నెరవేర్చుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## జనవరి 19 2025 నుండి 2025 ఫిబ్రవరి 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✞ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

జనవరి 19. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములను ఆశీర్వదించినందుకు

జనవరి 20. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబముల పట్ల దేవుని కనికరము మరియు కృప ఉన్నందుకై.

జనవరి 21. గతనెలలో మా ఆర్థిక అక్కఱలను మరియు ఆత్మసంబంధమైన అక్కఱలను తీర్చినందుకు

జనవరి 22. మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములు మరియు వారి విశ్వాసులను ఆశీర్వదించినందుకు

జనవరి 23. వేదాంతపరమైన సెమినార్లను క్రమబద్ధముగా నిర్వహించుటకు మమ్ములను బలపరచినందుకు

జనవరి 24. క్రిస్టమస్ మరియు నూతన సంవత్సర ఉత్సవములను మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలో అర్థవంతముగా మరియు ప్రభావవంతముగా జరుపుకొనుటకు మమ్ములను బలపరచి-నందుకు.

జనవరి 25. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల, మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు అను మొదలగు కార్యక్రమములన్నిటిని ఆశీర్వదించినందుకు.

జనవరి 26. మా సీనియర్ పాస్టర్, పలురకములైన పరిచర్యల ద్వారా సువార్తను ప్రచురించుటకు ఆయన కలిగియున్న సమర్పణను బట్టి

జనవరి 27. సువార్త వినని ప్రజలను సువార్త ద్వారా దర్శించుటకు మా యూట్యూబ్ పరిచర్యలోని 5 నిమిషముల వర్తమానమును ఆశీర్వదించినందుకు

జనవరి 28. 16 భాషలలో మా ప్రచురణలను అనగా మా ముద్రణాయంత్రములో ముద్రించబడి మిషన్‌ఫీల్డులకు పంపించిన మా ప్రచురణలను ఆశీర్వదించినందుకు

జనవరి 29. మా ప్రతిధ్వనించు పిలుపు ఉద్యోగులను మరియు వారి కుటుంబ-ములను మంచి ఆరోగ్యము మరియు దైవిక కాపుదలతో ఆశీర్వదించినందుకు.

జనవరి 30. మా కో-ఆర్డినేటర్లు, ఫీల్డు మిషనరీలు మరియు వారి కుటుంబ-ములను ఆశీర్వదించినందుకు

జనవరి 31. ప్రధాన సంఘము మరియు శాఖ సంఘముల యొక్క సీనియర్ నాయకులు మరియు మా పాస్టర్లను ఆశీర్వదించినందుకు.

ఫిబ్రవరి 01. మా వైద్యశాల పరిచర్యలో దేవుని ఆశ్చర్యకార్యములను బట్టి

ఫిబ్రవరి 02. మా ప్రధాన సంఘములో పురుషుల సభ విషయములో ఆయన ఆశీర్వాదములను బట్టి

ఫిబ్రవరి 03. మా యౌవన మరియు కిడ్ కేర్ పరిచర్య కొరకు మా గ్లోబల్ విజన్ పరిచర్యను ఆశీర్వదించినందుకు వీటికొరకు ప్రార్థించుము....

## ✞ వీటి కొరకు ప్రార్థించుము.....

ఫిబ్రవరి 04. ప్రపంచములోని అన్ని దేశాలనుండి నూతన వ్యాధుల సంక్రమణలు తొలగించబడునట్లు

ఫిబ్రవరి 05. ప్రతిధ్వనించుపిలుపు యొక్క యౌవన మరియు ఔట్‌రీచ్ పరిచర్యల కొరకు

ఫిబ్రవరి 06. ఈ సంవత్సరము ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల కొరకు అవసరమైన నిధులకొరకు

ఫిబ్రవరి 07. ప్రపంచమంతట ఉన్న స్త్రీలు మరియు పిల్లల క్షేమము కొరకు

ఫిబ్రవరి 08. మిషనరీలు మరియు దేవుని సేవకులపట్ల ఉన్న హింస నిలిపివేయబడునట్లు

ఫిబ్రవరి 09. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులను సమస్తమైన కీడులనుండి కాపాడునట్లు

ఫిబ్రవరి 10. ఇశ్రాయేలు, పాలస్తీనా, రష్యా మరియు ఉక్రెయిన్‌ల యొక్క సమాధానము కొరకు

ఫిబ్రవరి 11. ప్రభుత్వ పరీక్షల కొరకు సిద్ధపడుచున్న విద్యార్థులకొరకు

ఫిబ్రవరి 12. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థుల కాపుదల కొరకు

ఫిబ్రవరి 13. మా కార్యాలయ సిబ్బంది మరియు ముద్రణాయంత్ర సిబ్బంది యొక్క మంచి ఆరోగ్యము కొరకు

ఫిబ్రవరి 14. మా ఉప సంపాదకులు మరియు వారి కుటుంబ సభ్యులకొరకు

ఫిబ్రవరి 15. భూమిమీద ఆయన రాజ్యమును నిర్మించుటకు మాకు కావలసిన దర్శనములను అనుగ్రహించునట్లు

ఫిబ్రవరి 16. అనారోగ్యము, దారిద్ర్యము మరియు ఆకలితో అలమటిస్తున్న ప్రజలకొరకు

ఫిబ్రవరి 17. మత్తు పదార్థములకు మరియు చెడు అలవాట్లకు బానిసైన ప్రతి ఒక్కరు మారుమనస్సు పొందునట్లు

ఫిబ్రవరి 18. ప్రపంచమంతట సమాధానము కొరకు

4వ పేజి తరువాయి భాగము...

తన సహోదరులచేత విడువబడిన యోసేపు గుంటలో నిరీక్షణలేని పరిస్థితిని అనుభవించియుంటాడు. నాకు భవిష్యత్తు లేదని అతడు ఆలోచించియుండవచ్చును. దేశములో ప్రాముఖ్యమైన వ్యక్తియొక్క భార్యపట్ల చెడుగా ప్రవర్తించాడు అనే తప్పు నిందను మోపి, చెరసాలలో వేయబడినప్పుడు అతనియొక్క నిరాశను గురించి ఊహించుము. చెరసాల నుండి విడుదల అసాధ్యముగా కనిపించినది. శక్తిమంతుడైన పోతీఫరుకు వ్యతిరేకముగా ఎవరు నిలువగలరు?

అయినప్పటికి, యోసేపు శ్రమల మధ్యలో, దేవుడు తన కార్యమును చేయుచు ఉండెను. ఊహించని పరిస్థితుల ద్వారా, దేవుడు యోసేపును పైకి లేవనెత్తుటకు ఫరోను ఉపయోగించుకున్నాడు. అయితే ఈ మార్పు రాత్రికి రాత్రే జరుగలేదు. దానియంతటి ద్వార, యోసేపు దేవునియందు సంపూర్ణముగా విశ్వసించుటను నేర్చుకున్నాడు.

దేవుడు నేడు కూడ అదే రీతిగా ఉన్నాడు, ఈ సంవత్సరము, మీ నిరీక్షణను తిరిగి పురికొల్పుటకు మరియు మీ జీవితమును ఉన్నతస్థాయికి తీసుకొని వెళ్లుటకు ఆయన సరియైన ప్రజలను మీకు పరిచయము చేయును. ఆయన మహిమ మరియు మీ తలను పైకెత్తువాడైయున్నాడు. మీ పరిస్థితి ఎంతటి దీనపరిస్థితిలో ఉన్నప్పటికి లేక మీ ముందు మార్గము ఎంత అసాధ్యమైనదిగా కనిపించినప్పటికి, మీ సృష్టికర్తయందు విశ్వాసముంచుము. మీరు అడుగువాటన్నిటికంటెను ఊహించువాటన్నిటికంటెను ఆయన అధికముగా చేయ శక్తిగలవాడు.

## 3. మీకు దయచేయు దేవుడిని జ్ఞాపకము చేసుకొనుము.

అయితే మీరు మా సామర్థ్యము మా బాహుబలము ఇంత భాగ్యము మాకు కలుగజేసెనని అనుకొందురేమో కాగా నీ దేవుడైన యెహోవాను జ్ఞాపకము చేసికొనవలెను. ఏలయనగా తాను నీ పితరులతో ప్రమాణము చేసినట్లు తన నిబంధనను నేటివలె స్థాపింపవలెనని మీరు భాగ్యము నంపాదించుకొనుటకై మీకు సామర్థ్యమును కలుగజేయువాడు ఆయనే. ద్వితీయోప... 8:17,18.

ద్వితియోపదేశకాండము 8వ అధ్యాయము బైబిలులోని నాకు ఇష్టమైన వాక్య భాగములలో ఇది ఒకటి. మనము కలిగియున్న బలము, శక్తి, బుద్ధి, మరియు విజయము అను మొదలగునవన్నియు దేవుని యొద్దనుండి వచ్చును అని మనకు చాలా లోతుగా జ్ఞాపకము చేయుటలో సహాయము చేస్తుంది. ఇది గర్వమునకు వ్యతిరేకముగా మనలను హెచ్చరిస్తుంది, మన సామర్థ్యములను గురించి అతిశయించకుండ లేక మనకొరకు సమస్తమును అనుగ్రహించిన దేవుని మరచిపోకుండ ఈ వాక్య భాగము సహాయము చేస్తుంది.

మన అంతరంగిక ఆలోచనలను కూడ ఈ వచనము తెలియజేస్తుంది, మీ హృదయములో మీరు చెప్పవచ్చును అని తెలియజేస్తూ... కొన్నిసార్లు మన ఆలోచనలు మరియు క్రియలు జతపరచబడవు అని దేవుడు అర్థము చేసుకొనును. అందుకే ఈ హెచ్చరిక మాటలను దాటి మన హృదయపు ఆలోచనలలోనికి వెళుతుంది.

మీరు ఈ సంవత్సరములోనికి ప్రవేశించుచుండగా, దేవుడు ప్రతి పరిస్థితిలో మీకు దయచేయువాడుగా ఆయన నిలిచియుంటాడు. ఐదు రొట్టెలు మరియు రెండు చేపలను 5,000 మంది ప్రజలకు పంచిపెట్టిన దేవుడు మీ అక్కఱలను తీర్చుటకు ఎంతగానో చాలినవాడు అని జ్ఞాపకము చేసుకొనుము.



**fish - sufficient food!**

మీరు ఈ సంవత్సరమును ప్రాముఖ్యమైన సవాళ్లతో ప్రారంభము చేస్తు ఉండవచ్చును - మీ కుటుంబమును లేక మీ కుటుంబమునకు సమస్తమును ఏ విధముగా అనుగ్రహించాలి అనే దానిని గురించి అనిశ్చితతో ఉండవచ్చును. మీ హృదయములో దేవుని నిశ్చయత మరల మరల ప్రతిధ్వనించనిమ్ము. నేను నీకు సమస్తమును దయచేయువాడను. అధైర్యపడవద్దు లేక దిగులుపడవద్దు. నేను విధవరాలిని మరియు ఆయన కుమారుడిని కొంచెము పిండి మరియు కొంచెము నూనెతో కరువంతటిలో పోషించగలిగినప్పుడు, నేను మీకు కూడ సమస్తమును దయచేయగలను.

## 4. మీ విశ్రాంతి దినమును జ్ఞాపకము చేసుకొనుము!



**New Testament Christians traditionally celebrate Sunday!**

విశ్రాంతిదినము తరచుగా వివాదాస్పదమైన అంశము. శనివారమును ఏడవదినముగా నేను గుర్తించినప్పుడు, క్రొత్త నిబంధన క్రైస్తవులు సాంప్రదాయముగా ఆదివారమును - ప్రభువు పునరుత్థాన దినముగా జ్ఞాపకము చేసుకుంటారు.

....Contd. to page 8


ECHO OF HIS CALL 1969-2019
REACHING NATIONS

NEHEMIAH BIBLE COLLEGES,
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Qualification : 10th Standard & above
Rush for admission! Medium :Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Diploma in Theology
Recognised by
International Christian Leaders &
Senior Pastors for the past 55 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
3. **BIBLECOR -** Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes – Seminars & Retreats
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
13. **Early Morning Service : 5.30 a.m. Sunday**
14. **Preliminy Service : 8.00 a.m. Sunday**
15. **Tamil Service : 8.30 a.m. Sunday**
16. **Youth Meeting : 11.00 a.m. Sunday**
17. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
18. **Hindi Service : 4.00 p.m. Sunday**
19. **Telugu Service : 5.00 p.m. Sunday**
20. **English & Hindi Service : 6.00 p.m. Sunday**
21. Feedback Time : 7.30 p.m. Sunday
22. Women's Prayer : 5.30 p.m. Wednesday
23. Men's Prayer : 7.00 p.m. Friday
24. Discipleship Meeting : 6.00 p.m. Saturday
25. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
26. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
27. Ministers' Meeting : 6.00 p.m. First Saturday
28. Parents' Prayer : 4.00 p.m. First Sunday
29. Night Prayer : 9.30 p.m. Third Friday
30. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
31. Holy Communion : Second Sunday Services
32. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
33. Staff Devotion : 9.00 a.m. daily
34. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించు నుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957,
CHEPAUK, CHENNAI-600 005.
Ph: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell: 98410 71852, 95661 31858
E.mail: biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

## యెహోవాను ఆశ్రయించువారికి ఏ మేలు కొదువయై యుండదు- కీర్తనలు 34:10.

1969వ సంవత్సరమునుండి, ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలు మేము ప్రారంభము చేసినప్పుడు మా పలురకములైన పరిచర్యల కొరకు మేము ఆర్థిక అక్కఱలలో ఉంటిమి. పనివారికొరకు జీతములు ఇచ్చుటకు, ముద్రించిడానికి కావలసిన కాగితము, పోస్టల్ స్టాంపులు, టెలిఫోన్ చార్జీలు, విద్యుత్ చార్జీలు, భవనాల కొరకు బాడుగ, రవాణా, ప్రేమ అను మొదలగువాటికి మేము ధనమును అక్కఱగా కలిగియుంటిమి.

వ్యక్తిగతముగా మాట్లాడాలంటే, నా ప్రభువైన యేసుక్రీస్తు నాకు చాలినవాడు. నేను ఎప్పటికిని ఎవరి ఇంటి తలుపు లేక కార్యాలయమును తట్టక సమయము ఉన్నంతవరకు వేచియుండేవాడిని. నేను ఆర్థిక సహాయము కొరకు స్నేహితులను లేక నా సంఘ సభ్యులను కూడ సమీపించే అలవాటును నేను కలిగియుండలేదు. అయితే ఇప్పటివరకు, నన్ను పిలిచిన ప్రభువు నా అక్కఱలన్నిటిని తన స్వంత మార్గములో ఆశ్చర్యకరముగా తగిన సమయమందు తీర్చాడు.

అక్కఱ మరియు కష్టసమయాలలో, భరించుటకు ఇది నా సమయము అని పరిస్థితులవైపు నేను చూచేవాడిని, ప్రార్థన చేయుటకు దేవుడు నన్ను ప్రేరేపించునంతవరకు మరియు ప్రార్థనలో దేవునితో సరియైన సంబంధము కలిగియుండు సమయము వరకు నేను ఎదురుచూచేవాడిని. ఈ అనుభవముల తరువాత నేను గొప్ప ఆశ్చర్యకార్యములను అనుభవించాను. అటువంటి పరిస్థితులలో, దేవుడు నేను ఎరుగని ప్రజలను నాకు సహాయము చేయుటకు లేపాడు. అనేకసార్లు దేవుడు నన్ను మరియు నా కుటుంబమును నాకు తెలియని ప్రజల ద్వారా పోషించాడు!

1975వ సంవత్సరములో, నేను భారతదేశ లెక్కల ప్రకారముగా మా ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ముద్రించు బాపూజీ ముద్రణాయంత్రము వారికి 300 రూపాయలను చెల్లించాల్సి ఉండేది. నా చేతిలో ధనము లేని కారణముచేత, ధనమును చెల్లించడములో ఆలస్యము అయినది. ఒక ప్రత్యేకమైన గురువారము, తరువాయి సోమవారము డబ్బును చెల్లిస్తానని నేను ఆ ముద్రణాయంత్రము యొక్క మేనేజర్‌కు చెప్పాను. అయితే నాకు డబ్బులు వచ్చుటకు ఎటువంటి ఆధారము లేకుండెను. నా అక్కఱ గురించి నేను దేవునికి ప్రార్థన చేశాను మరియు సమాధానముతో నిలిచియుంటిని. మరుసటి ఆదివారము వరకు నాకు కావలసిన డబ్బు రాలేదు.

సోమవారము ఉదయము, నేను తపాలా కార్యాలయములో నా మెయిల్ బాక్సును తెరచినప్పుడు దక్షిణ భారతదేశములోని మధురై మరియు టుటికోరిన్ మధ్య ఉన్నటువంటి ఒక చిన్న గ్రామమైన నాగలాపురమునుండి ఒక ఎన్వలప్‌ను కనుగొన్నాను. అందులో బ్యాంక్ డిమాండ్ డ్రాఫ్ట్ ( క్రాస్ చేయబడనటువంటి) 300 రూపాయలకు ఉండెను. ఆ రోజుకు ఆ డబ్బు సరిపడేంతగా ఉండెను. నేను ఇచ్చిన మాట ప్రకారముగా ముద్రణాయంత్రమునకు డబ్బును చెల్లించుటకు దేవుడు నన్ను బలపరచాడు. దేవునికి మహిమ కలుగునుగాక!



అనేక సంవత్సరములు తరువాత, నేను ఆ వ్యక్తిని కలవడానికి నాగలాపురము గ్రామమునకు వెళ్లాను. నేను ఆశ్చర్యపోయే విధముగా, బూట్లను సిద్ధముచేసే ఒక పేదవాడిగా అతడుండుట కనుగొన్నాను.

అతడు నన్ను చూచి చాలా సంతోషమునకు గురియయ్యాడు. అతడు నాతో, అయ్యా, ఆ ప్రత్యేకమైన గురువారము, ఎవరో ఒకరు నా హృదయముతో మాట్లాడుచున్నట్లుగా నేను భావించాను, ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యల కొరకు ఆ సమయములో నా దగ్గర ఉన్న 300 రూపాయలను పంపుటకు నన్ను ఎవరో బలవంతము చేశారు. కాబట్టి నేను ఆ డబ్బును శుక్రవారము పంపించాను మీరు దానిని సోమవారము పొందుకున్నారు.

ఆ విధముగా ప్రభువైన యేసుక్రీస్తు నా జీవితములో ఆశ్చర్యకార్యములను జరిగించాడు.

అవును, ఇది కష్టముతో కూడిన మార్గము. అయినప్పటికి, నేను ప్రతిరోజు దేవుని మహిమయొక్క గొప్పతనమును అనుభవించుటకు సాక్షినైతిని. ప్రభువు నా కాపరి. నాకు ఏమియు కొదువలేదు.

**యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు.** కీర్తనల గ్రంథము 23:1

************

6వ పేజి తరువాయి భాగము....

అనేక మధ్య తూర్పు దేశాలలో, ఏదిఏమైనా, శుక్రవారము విశ్రాంతి దినముగా ఆచరించబడుతుంది. మీరు ఆ ప్రాంతములలో నివసించుచున్నట్లయితే, శుక్రవారము సంఘముగా కూడుకొనుట అనేది ఒక నియమము అవుతుంది.

నేను చెప్పాలి అనుకున్నది చాలా సులువైనది. మీరు శుక్రవారము, శనివారము లేక ఆదివారమును ఆచరించిన, దానిని పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకము ఉంచుకొనుము. లేఖనము సెలవిచ్చునదేమనగా, ....యెహోవా విశ్రాంతి దినమును ఆశీర్వదించి దాని పరిశుద్ధ పరచెను నిర్గమకాండము 20 : 11. ఈ ఆజ్ఞ ఆ దినమున దేవునికి ప్రాధాన్యతను ఇవ్వడము గురించి తెలియజేస్తుంది.

ఆయనతో ఎక్కువ సమయము గడుపుము, ఆ దినమును ఆరాధించుటకు మరియు ప్రతిఫలింపజేయుటకు సమర్పించుము.

విశ్రాంతి దినమున విశ్రాంతి తీసుకొనడమును గురించి కొందరు ఈ విధముగా వివరించారు, నిద్రించుటకు లేక సంఘముగా కూడుకోవడానికి బదులుగా విశ్రాంతి తీసుకొనడానికి. అయితే ప్రియమైన స్నేహితులారా, నేను మిమ్ములను దీనమనస్సుతో వేడుకొనవలసినది ఏమనగా, దేవునికి చెందినది ఆయనకు ఇమ్ము. కైసరువి కైసరునకును దేవునివి దేవునికిని చెల్లించుడి మత్తయి 22:21. వారములో ఒకరోజు దేవునికి చెందినది - ఆయనకు ఇవ్వవలసిన దానిని దొంగిలించవద్దు.

దురదృష్టవశాత్తు, మనలో అనేకులు మన ప్రాధాన్యతలను భద్రము చేసుకున్నారు. మిగిలిన క్షణములను మనము దేవుడికి ఇస్తున్నాము, మన పని తరువాత మాత్రమే ఆయన యొద్దకు మనము వస్తున్నాము లేక వ్యక్తిగత పనుల తరువాత. క్రింద ఉన్న కారణములచేత మనము మనలను సమర్థించుకొనుచున్నాము.

నేను పనిచేయాలి, లేకపోతే నా బిల్లులు ఎవరు చెల్లిస్తారు?

నా పరీక్షలు పాస్ కావడానికి నేను ఆదివారమున తరగతులకు హాజరగుదును.

నేను ఆడుకోవలసినది ఎంతగానో ఉన్నది, దేవుడు వృత్తిపరముగా నా బలమును ఉపయోగించుటకు ఆయన నాకు బలమును అనుగ్రహించాడు.

ఈ కారణములు సరిగానే అనిపించవచ్చును, అయితే మనలను మనము అడుగవలసిన దేమనగా. ఈ ఎన్నికలలో ఎవరిని మనము మహిమపరచుచున్నాము?

బైబిల్ సెలవిచ్చుచున్నదేమనగా, ...మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమకొరకు చేయుడి. 1 కొరింథీ.. 10:31. మనము నిజముగా ఆయనను మహిమపరచుచున్నామా? ఇది చాలా ప్రాముఖ్యమైన ప్రశ్న.

## 5. మీరు ఎక్కడ పడిపోయారో జ్ఞాపకముంచుకొనుము!



**Repent and turn back to Me!**

బైబిల్ మనకు ఒక గంభీరమైన హెచ్చరికను ఇస్తున్నది.

నీవు ఏ స్థితిలోనుండి పడితివో అది జ్ఞాపకము చేసుకొని మారుమనస్సుపొంది ఆ మొదటి క్రియలను చేయుము. అట్లుచేసి నీవు మారుమనస్సు పొందితేనే సరి, లేనియెడల నేను నీ యొద్దకు వచ్చి నీ దీపస్తంభమును దాని చోటనుండి తీసివేతును (ప్రకటన...2:5).

ఈ సంవత్సర ప్రారంభములో, మన జీవితములను మదించుటకు సమయమును గడుపుదాము. మనము ఎక్కడ పడిపోయాము? మనము తిరిగి దేనిని చేయుటకు ప్రారంభము చేయాలి, దేనిని చేయుటకు ఆపాలి లేక వేరే విధముగా చేయాలి? దేవుడు తన దగ్గరకు తిరిగి మనము రావాలని ఆయన మృధువుగా పిలుచుచున్నాడు, ప్రత్యేకముగా ప్రస్తుతము.

ఆయన యొద్దకు రమ్ము, ఆయన తన చేతులు చాపి మీ కొరకు ఎదురుచూచుచు ఉన్నాడు, ప్రేమతో మరియు నిరీక్షణతో నిండినవాడై ఎదురుచూచుచున్నాడు. ఆయన ప్రేమ, కనికరము, లేక అనుగ్రహమునకు అపాత్రులమని భావించినప్పటికి, దీనిని జ్ఞాపకము చేసుకొనుము. మనము ఆయన కృపను అక్కఱగా ఉన్నామని ఎరిగినప్పటికి యేసు సిలువమీద చనిపోయాడు.

ఆయన మన పాపములను క్షమించుటకు సిద్ధముగా ఉన్నాడు, విరిగిన మన జీవితములను తీసికొని నూతనముగా చేయుటకు సిద్ధముగా ఉన్నాడు. నిజమైన ప్రశ్న ఏమిటనగా, మన విరిగిన జీవితములను ఆయనకు సమర్పించుటకు మనలను మనము సమర్పించుకొనుటకు ఇష్టపడుచున్నామా మరియు మన జీవితములను చక్కపరచుటకు అనుమతిస్తున్నామా?

ప్రభువునందు ఫలభరితమైన మరియు బహుగా ఫలించు జీవితముగా ఈ సంవత్సరము ఎదుగుము. ఆయన ప్రేమతో అనేకుల జీవితములను తాకు వ్యక్తిగా మీరు జీవించుదురుగాక మరియు యేసుక్రీస్తు యొక్క వెలుగును నిరంతరము ప్రకాశించుదురు గాక, మీ చుట్టు ఉన్న ప్రపంచమునకు వేరై ప్రత్యేకముగా జీవించుదురు గాక.

**********


## వెంటనే కావలసినవి

అత్యంత వేగముతో ప్రతిధ్వనించు పిలుపు విస్తరించుచున్నది, మేము మిషన్‌మీద మనస్సు, సమర్పణ మరియు నమ్మకస్థులైన స్త్రీ, పురుషులైన అభ్యర్థులును క్రింది వాటి కొరకు అక్కఱ కలిగియున్నాము.

- మా ప్రధాన సంఘమునకు పుల్‌టైమ్ ఉప కాపరులు
- చెన్నైలోని మా శాఖ సంఘములకు పుల్ టైమ్ ఉపకాపరులు
- పుల్‌టైమ్ భద్రతా సిబ్బంది
- డి టి పి ఆపరేటర్లు మరియు టైపిస్టులు
- ఇంగ్లీషు మరియు ఇతర భాషలలో వ్రాయటము మరియు మాట్లాడటము బాగుగా వచ్చినవారు
- పరిపాలనలో ఆసక్తి కలిగిన కార్యాలయ మేనేజర్లు
- మా పరిచర్యను అభివృద్ధిలోనికి తీసుకొని వెళ్లు వాలంటీర్లు
- పుల్‌టైమ్ డ్రైవర్లు
- మెట్రిక్యులేషన్ పాఠశాల కొరకు ప్రిన్సిపాల్ మరియు టీచర్స్
- పుల్‌టైమ్ వంటచేయువారు (స్త్రీలు)
- పుల్‌టైమ్ హౌస్‌కీపింగ్ ఉద్యోగులు

**అర్హత మరియు అనుభవము ఆధారముగా జీతము**

ధరఖాస్తు చేసుకొనుము
వాట్సాప్ నంబర్: 98412 71858
E-mail:
Sam@echoofhiscall.org

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

***1. Bank : State Bank of India***

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

***2. Bank : ICICI Bank***

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

***3. Bank : State Bank of India***

(This Account is for Tax Exemption for Indians only )

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ

*****

E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-  జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th JANUARY, 2025

If un-delivered please return to:

**ECHO OF HIS CALL (TELUGU)**

P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

***JESUS LOVES YOU!***

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**